ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Friday, April 30th, 2010



హస్తాభినయం వర్క్‌షాపులో పాల్గొన్న యువతులు

# హస్తాభినయంపై వర్క్‌షాపు

బెంగళూరు, ఏప్రిల్ 29 (న్యూస్‌టుడే): నగరంలోని జైన్ విశ్వవిద్యాలయం పర్ఫార్మింగ్ ఆర్ట్స్ స్నాతకోత్తర విభాగం హస్తాభినయంపై మూడు రోజుల వర్క్‌షాపు నిర్వహించింది. అభినయ దర్పణ సంస్థ ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసింది. భారతీయ నృత్య సంప్రదాయంలో ఆంగికం, ఆహార్యం, వాచకం, సాత్వికం అనే చతుర్విధాభినయాలున్నాయి. వాటితో పాటు హస్తముద్రలు కూడా వున్నాయి ఆంగికంలోని హస్తాభినయంలో అభ్యర్థులకు శిక్షణనిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వంద మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.